






# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 14 | అక్టోబర్ | 2026 | పేజీలు 7 | www.manamepaper.com




# కరెంటు కష్టమే!

## జలాశయాల్లో అడుగంటిన నీరు

## నిలిచిపోయిన కరెంటు ఉత్పత్తి

### రాబోయే రోజుల్లో కరెంటు కోతల ముప్పు పొంచి ఉందా?

### పెరుగుతున్న డిమాండ్.. తగ్గుతున్న ఉత్పత్తి

### ఆచితూచి కరెంటు వాడాలంటున్న విద్యుత్ అధికారులు!

రాష్ట్రంలో విద్యుత్ రంగానికి మరోసారి ముసలం ముంచుకొచ్చేలా కనిపిస్తోంది. ఒకవైపు రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, మరోవైపు రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలలో నీటి మట్టాలు వేగంగా పడిపోతుండటంతో కరెంటు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. జలాశయాలలో తగినంత నీరు అందుబాటులో లేకపోవడంతో హైడల్ (జల విద్యుత్) ఉత్పత్తి కేంద్రాలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. దీంతో రాబోయే రోజుల్లో విద్యుత్ కోతల ముప్పు పొంచి ఉందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

*– చండూర్, అక్టోబర్ 13 (మనం న్యూస్)*

#### జలాశయాల్లో నీటి కొరత - ఆగిపోయిన ఉత్పత్తి

రాష్ట్రంలోని పలు కీలక ప్రాజెక్టులు మరియు జలాశయాలలో ప్రస్తుతం నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. వర్షాకాలం ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, ఉన్న నీటిని సాగునీటి అవసరాలకు విడుదల చేయడంతో జలాశయాల రిజర్వాయర్లు బోసిపోయాయి. దీనివల్ల జల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి జరగక, గ్రిడ్‌కు అందాల్సిన విద్యుత్ సరఫరా గణనీయంగా పడిపోయింది. ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల పీక్ అవర్స్‌లో (ఎక్కువ డిమాండ్ ఉండే సమయాల్లో) గ్రిడ్‌ను బ్యాలెన్స్ చేయడం అధికారులకు సవాలుగా మారుతోంది.

#### పెరుగుతున్న డిమాండ్ - సవాళ్లు?..

ఇటు పరిశ్రమలు అటు వ్యవసాయ రంగాలు అదేవిధంగా గృహ అవసరాల డిమాండ్ ఎక్కడ తగ్గడం లేదు. కానీ డిమాండ్ కు తగినట్లుగా కరెంటు సరఫరా చేయడానికి హైడల్ ధర్మల్ ఉత్పత్తిలో లోటు స్పష్టంగా కనిపిస్తోంది హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నుంచి తగిన విద్యుత్ రాకపోవడం వల్ల ధర్మల్ విద్యుత్

- మిగతా 2లో..



# ఆధార్ సేవలు వేగవంతం చేయాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్లగొండ–అక్టోబర్ 13 (మనం ప్రతినిధి) : మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో అన్ని వయసుల వారి

- మిగతా 2లో..

# సమస్యలు సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా

### ప్రజలకు సమర్థవంతమైన పోలీసు సేవలు

రోడ్డు ప్రమాదాల నివరణ, సైబర్ మోసాల నివారణ పై ప్రత్యేక దృష్టి

దుర్గా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత.

ఉత్సవాల వేళ గ్రామాల్లో యువతపై సమస్యలు సృష్టించే చూస్తూ ఊరుకోం

విది నిర్వహణలో పోలీసు సిబ్బంది ఉత్తమ ప్రతిభకు ప్రశంశ ప్రోత్సాహకాలు

సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ



2లో..

# సమస్యలు సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా



సూర్యాపేట అక్టోబర్ 13 (మనం ప్రతినిధి) : నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గా ఎస్పి మాట్లాడుతూ పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. ఎస్పీ ఎస్టీ. పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. పండుగల వేళ దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఏటీఎం. కేంద్రాలు, బ్యాంక్ లలో అలారం సిస్టం, సీసీటీవీ కెమెరా సిస్టం బలోపేతం చ3సెలా సంభందిత అధికారులను ప్రోత్సహించాలని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. సైబర్ మోసాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి, జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి చేసే అక్రమ రవాణా మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పిడిఎస్. రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడీ, డిఎస్పి లు ప్రసన్న కుమార్, రవి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డి సి ఆర్ బి.ఇన్స్పెక్టర్ మగ్దుశీ అలి, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు వెంకటయ్య, నాగేశ్వరరావు, రాజశేఖర్, ఉపేందర్ రావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నవీన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఐటీ కోర్ ఎస్ఐ సాయిరాం, బరోసా, షీ టీం ఎస్ఐ లు, స్టేషన్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

### దసరా పండుగ వేల భద్రతపై ఇంటి సూచనలు

దసరా పండుగ సందర్భంగా ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి దూరప్రాంతాలకు వెళ్లే ప్రజలు దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి: ఇంటిని ఎక్కువ రోజులు మూసి ఉంచి ఊరికి వెళ్లే విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేస్తే, ఆ ప్రాంతంలో పోలీసుల గస్తీ పెంచేందుకు అవకాశం ఉంటుంది అని తెలిపారు.ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వండి: మీరు ఊరికి వెళ్తున్న విషయాన్ని నమ్మకమైన ఇరుగుపొరుగు వారికి తెలియజేసి, ఇంటి పరిసరాలను గమనించవలసిందిగా తెలపాలన్నారు. గేటుకు తాళం వేసి వెళ్లడం ఒక్కటే సరిపోదు: ఇంటి ప్రధాన ద్వారంతో పాటు వెనుక ద్వారాలు, కిటికీలు, బాల్కనీ తలుపులు సరిగా మూసి ఉన్నాయో లేదో తనిఖీ చేసి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోండి: ఇంటిలోని అన్ని తలుపులు, కిటికీలకు పటిష్టమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి తాళాలను రహస్య ప్రదేశాల్లో ఉంచవద్దు గోడలపై, డోర్ మ్యాట్ల కింద, చెత్తబుట్టల్లో, చెట్ల కుండీల్లో లేదా ఇతరులకు సులభంగా తెలిసే ప్రదేశాల్లో తాళాలు పెట్టి వెళ్ళకండి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి: ఇంటి ప్రధాన ద్వారం, గేటు, ఇంటి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, అవి పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలన్నారు.అలారం వ్యవస్థ ఏర్పాటు చేసుకోండి: అనుమానాస్పద కదలికలు లేదా అనధికార ప్రవేశాన్ని గుర్తించే సెక్యూరిటీ అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి.విలువైన వస్తువులను ఇంట్లో ఉంచవద్దు: బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా సురక్షితమైన ప్రదేశంలో భద్రపరుచుకోవాలన్నారు. ఇంటి గురించి సోషల్ మీడియాలో వెల్లడించవద్దు మీరు ఎప్పుడు ఊరికి వెళ్తున్నారు, ఎన్ని రోజులు ఇంట్లో ఉండరు అనే వివరాలను సోషల్ మీడియాలో బహిరంగంగా పోస్టు చేయకండి.విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు తనిఖీ చేయండి ఇంటి నుంచి బయలుదేరే ముందు అవసరం లేని విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసి, గ్యాస్ కనెక్షన్‌ను సురక్షితంగా ఉంచండి. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండండి: మీ కాలనీలో లేదా వీధిలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలి.ఇంటి బయట విలువైన వస్తువులు కనిపించకుండా చూడండి తలుపుల దగ్గర లేదా కిటికీల ద్వారా కనిపించేలా నగదు, ఆభరణాల పెట్టెలు, ఇతర విలువైన వస్తువులను ఉంచవద్దు. నమ్మకమైన వ్యక్తికి బాధ్యత అప్పగించండి: వీలైతే మీ ఇంటిని అప్పుడప్పుడు పరిశీలించేలా నమ్మకమైన వ్యక్తిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.. తాళం వేసిన ఇల్లు అనుమానాలకు తావివ్వకుండా జాగ్రత్తపడండి: ఇంటి ముందు పేరుకుపోయే వార్తాపత్రికలు, పాల ప్యాకెట్లు, ఇతర వస్తువులను తొలగించేలా ఏర్పాట్లు చేసుకోండి.దొంగతనం జరిగినట్లు అనుమానం వచ్చినా అప్రమత్తంగా ఉండండి: ఇంటి తాళాలు పగలగొట్టినట్లు లేదా ఇంట్లోకి ఎవరైనా ప్రవేశించినట్లు అనిపిస్తే లోపలికి వెళ్లకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలి.దసరా పండుగను ఆనందంగా జరుపుకోండి.. మీ ఇంటి భద్రతను మరచిపోకండి! మీ అప్రమత్తతే మీ ఇంటికి రక్షణ కవచం. పోలీసులకు సహకరించండి దొంగతనాల నివారణలో భాగస్వాములు కండి అని ఎస్పీ పిలుపునిచ్చారు.ఓ

# ఆధార్ సేవలు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఆధార్ నమోదు శాతాన్ని పెంచడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని , జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఆధార్ జనరేషన్ ప్రక్రియ వేగాన్ని పెంచాలని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. 5 సంవత్సరాలు మరియు 15 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న పిల్లలకు ఉచితంగా నిర్వహించే 'తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్' ప్రక్రియపై విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారి కొత్త ఆధార్ నమోదు దరఖాస్తుల పరిశీలన మరియు రాష్ట్ర పోర్టల్ ప్యాకెట్ క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కిట్ల స్థితిగతులను, వాటి పనితీరును అసిస్టెంట్ మేనేజర్ సమీక్షించారు. సాంకేతిక సమస్యలు ఉన్న కిట్లను వెంటనే బాగు చేయాలని సూచించారు. ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు , ప్రత్యేకించి మారుమూల గిరిజన సమూహాల నివాస ప్రాంతాలలో ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశానికి అదనపు ఎస్పీ రమేష్, జిల్లా విద్యాశాఖాధికారి , సుసింధర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దత్రు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాహుల్, పోస్టల్ సూపరింటెండెంట్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దుర్గా రావు, ఆధార్ అసిస్టెంట్ మేనేజర్ శ్రవణ్, మీ సేవ ఏ ఓ రాజశేఖర్, మీ-సేవ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి, సిఎస్సి డిఎం ముక్కురామ్, తదితరులు హాజరయ్యారు.

# కరెంటు కష్టమే!

మొదటి పేజీ తరువాయి

కేంద్రాలపై భారం పడుతుంది. అయితే బొగ్గు కొరత ఇతర సాంకేతిక కారణాల రీత్యా థర్మల్ విద్యుత్తును కూడా ఒక నిర్దిష్ట పరిమితికి పెంచలేని పరిస్థితి నెలకొంది.( విద్యుత్ అధికారుల హెచ్చరిక.. ఆచితూచి కరెంటు వాడాలి). ఈ పరిణామాల నేపథ్యంలో విద్యుత్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు వాణిజ్య సముదాయాలు విద్యుత్తును వృధా చేయకుండా 'ఆచితూచి విద్యుత్తు వాడాలని' విజ్ఞప్తి చేస్తున్నారు. గృహ అవసరాలలో అనవసరంగా ఫ్యాన్లు లైట్లు ఏసీలు వాడకుండా విద్యుత్ ఆదా చేయాలని కోరారు. రాబోయే కాలంలో పవర్ ఒత్తిడిని తట్టుకోవడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని విద్యుత్ అధికారి ఘాజు సాయి గణేష్ ' తెలియజేశారు. రాష్ట్రంలో విద్యుత్ రంగానికి మరోసారి ముసలం ముంచుకొచ్చేలా కనిపిస్తోంది. ఒకవైపు రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, మరోవైపు రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలలో నీటి మట్టాలు వేగంగా పడిపోతుండటంతో కరెంటు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. జలాశయాలలో తగినంత నీరు అందుబాటులో లేకపోవడంతో హైడల్ (జల విద్యుత్) ఉత్పత్తి కేంద్రాలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. దీంతో రాబోయే రోజుల్లో విద్యుత్ కోతల ముప్పు పొంచి ఉందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

### సాగు నీటి సరఫరా నిలిచిపోవడం




జల విద్యుత్ కేంద్రాలు మరియు రిజర్వాయర్లపై ఆధారపడిన ప్రాజెక్టుల ద్వారా పంట పొలాలకు నీరు అందడం కష్టమౌతుంది. ముఖ్యంగా యాసంగి (రబీ) సాగుపై తీవ్ర నీటి ఎద్దడి నీడ పడనుంది. ఉచిత విద్యుత్ సరఫరాకు ఆటంకం: డిమాండ్‌కు సరిపడా విద్యుత్ ఉత్పత్తి జరగకపోతే, వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్ గంటలపై కోతలు విధించే ప్రమాదం ఉంది. దీనివల్ల బోర్లు మరియు మోటార్లు నడవక రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

### ఎండిపోతున్న పంటలు

కీలకమైన దశలో (పంట పూతకొచ్చే సమయాన లేదా ధాన్యం గింజ కట్టే వేళ) నీరు, కరెంట్ అందకపోతే పెట్టుబడి పెట్టిన పంట కళ్ల ముందే ఎండిపోయే దుస్థితి వస్తుంది. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు: విద్యుత్ సరఫరా సరిగా లేక ప్రత్యామ్నాయంగా డీజిల్ ఇంజన్లు లేదా జనరేటర్లను వాడాల్సి వస్తే రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది.

### తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలు

ఆరుతడి పంటల వైపు మళ్లడం: వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు (మొక్కజొన్న, వేరుశనగ, కందులు, పెసర్లు వంటివి) సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించాలి. తుంపర, బిందు సేద్యం (Micro Irrigation): నీటి వృథాను అరికట్టడానికి డ్రిప్ లేదా స్ప్రింక్లర్ విధానాలను విరివిగా వాడాలి. ఉన్న కొద్దిపాటి నీటితోనే ఎక్కువ విస్తీర్ణంలో పంటలకు తడులు అందేలా చూసుకోవాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అన్నపూర్ణ దేవి అలంకరణలో విజయ దుర్గాదేవి

**వైభవంగా శ్రీ నింబ మహాలక్ష్మి సమేత**
**శ్రీ అశ్వద్ధ నారాయణ స్వామి కళ్యాణం**



నేరేడుచర్ల అక్టోబర్ 12 మనం న్యూస్ : శ్రీదేవి నవరాత్రి దసరా వేడుకలలో భాగంగా మూడవ రోజు శ్రీ విజయ దుర్గా దేవి శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో మంగళవారం దర్శనమిచ్చారు. నేరేడుచర్ల పట్టణంలోగల శ్రీ విజయదుర్గ దేవి ఆలయం,శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయ అర్చకులు మొలుగు శ్రీనివాసాచార్యులు,ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజ నిర్వహించారు. నేరేడుచర్ల పట్టణంతో పాటు మండలంలోని పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు..దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా,అమ్మవారి దర్శనంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. శ్రీ విజయ దుర్గ ఆలయంలో శ్రీ నింబ మహాలక్ష్మి సమేత శ్రీ అశ్వద్ధ నారాయణ స్వామి వారి శాంతి కళ్యాణం (రావి చెట్టుకు వేప చెట్టుకు) ఆలయ పురోహితులు నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా తిలకించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, నాగండ్ల శ్రీధర్, కొనతం మంజులారెడ్డి చిత్తలూరు సైదులు, తాళ్ల లావణ్య సురేష్ రెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, బెల్లంకొండ శేఖర్, కొనతం రామిరెడ్డి, కొనతం శ్రీనివాస్ రెడ్డి దంపతులు, జానారెడ్డి, రాచకొండ అంజయ్య రాచకొండ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం పంపిన నిర్వహించారు.



## దుర్గామాతకు చైర్మన్ ప్రత్యేక పూజలు

తిరుమలగిరి అక్టోబర్ 13 (మనం న్యూస్) : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పాత గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద దుర్గామాతను చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజా కార్యక్రమాల్లో భాగంగా దుర్గామాత మండపం వద్ద అమ్మవారిని దర్శించుకుని,వేద పండితులు భాస్కర్ మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక అర్చనలు,హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గీతా బాబు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం జయచందర్,ప్రముఖ వ్యాపారస్తులు గుండా భాస్కర్,గుండా ఈశ్వరయ్య,సుబ్బారావు,నాని శ్రీను,విజయ్,ఎల్లయ్య,వీరేష్ మరియు కాలనీ మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగడిపేటలో వైభవంగా భవానీ మాత శరన్నవరాత్రి ఉత్సవాలు

**కన్నులపండువగా కోలాటాలు,**
**భజన కార్యక్రమాలు!**



చండూర్, అక్టోబర్ 13 (మనం న్యూస్) : చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో శ్రీ కనకదుర్గ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతున్నాయి. శ్రీ కనకదుర్గ యూత్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ నేతృత్వంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి మండపాన్ని అత్యంత మనోహరంగా, శోభాయమానంగా అలంకరించారు. అమ్మవారు ప్రతిరోజూ ప్రత్యేక అలంకరణలలో భక్తులకు దర్శనమిస్తూ కనువిందు చేస్తున్నారు. అమ్మవారి దివ్య రూపాలను వీక్షించడానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. సాయంత్రం వేళల్లో నిర్వహించే భజన కార్యక్రమాలు, మహిళల కోలాటాలు గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకునేలా చేస్తున్నాయి. సాంప్రదాయ బద్ధంగా సాగుతున్న ఈ వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి యూత్ సభ్యులు అన్నీ తానై ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 18వ తారీకు ఆదివారం రోజున అన్న ప్రసాద వితరణ ఉన్నట్లు ఉత్సవాల కార్య నిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.. అదేవిధంగా ఉత్సవాలకు సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# కుమ్మరులను బిసి-ఏ జాబితాలో చేర్చాలి

**కుమ్మరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**కుమ్మరుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి**

**నేరేడుచర్లలో కుమ్మరుల ఐక్య సమావేశం.. నూతన కమిటీల ఎన్నిక**

నేరేడుచర్ల: అక్టోబర్ 13 మనం న్యూస్ ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుమ్మర కులస్తులను బిసి బి జాబితా నుండి తొలగించి బీసీ ఏ జాబితాలో చేర్చాలని కుమ్మర సంఘం నాయకులు డిమాండ్ చేశారు . నేరేడుచర్ల టౌన్ హాల్లో నేరేడుచర్ల, పాలకవీడు మండలాల కుమ్మర కులస్థుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా , ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు గంగమ్మ గుడి నుంచి టౌన్ హాల్ వరకు 200 మందికి పైగా కులస్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కుమ్మర ప్రముఖుల విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. తమ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా సిరికొండ ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అల్వాల శ్రీధర్, పాలకవీడు మండల అధ్యక్షుడిగా టంగుటూరి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డపల్లి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్లం సంజీవరావు అధ్యక్షత వహించగా, జిల్లా నాయకులు మసంపల్లి సైదులు, కుమ్మర సంఘం నాయకులు టౌన్ కమిటీ అధ్యక్షులు నిమ్మన గోటి మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వరరావు, రాచకొండ అజయ్ మహేష్ పోరాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం



కోదాడ, అక్టోబర్ 13(మనం న్యూస్): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చొరవ తో నడిగూడెం సబ్ స్టేషన్ కు పెద్ద 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు. సమస్యను మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన మార్కెట్ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్. గత కొద్ది రోజుల నుండి ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి గ్రామంలో మండలంలో రైతులకు ప్రజలకు విద్యుత్ సమస్య ఏర్పడిందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో మంత్రి ఎమ్మెల్యేలు మాట్లాడి సమస్యను తెలుసుకొని 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారించడంతో మంగళవారం 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటంతో మండలంలో విద్యుత్ సమస్య పరిష్కారమైంది ట్రాన్స్ఫర్ ఏర్పాటు పనులను చైర్మన్ పరిశీలించారు. వారి వెంట స్థానిక సర్పంచి దున్న శ్రీనివాస్, ఉపసర్పంచి ఎలుగురి నాగరాజు, వార్డ్ మెంబర్లు దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య, నాగవరపు సరస్వతి, రాము, గుండు మహేందర్, కాసాని మాధవి, గోపీనాథ్, నాజీయా, రియాజ్, నాయకులు కాసాని వెంకన్న, గుండు శ్రీనివాస్, రుణబోతు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పందిరి శ్రీనివాస్ రెడ్డి, తంగేళ్ల లింగయ్య, దసచారి, విజయ్, గోపాల్, విద్యుత్ శాఖ అధికారి జీవీ గణేష్, ఏ శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, గురుస్వామి, శేఖర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి



ఆత్మకూర్ ఎస్, అక్టోబర్ 13, మనం న్యూస్ : ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కోటి నాయక్ తండాలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులుతెలిపిన వివరాల ప్రకారం కోటి నాయక్ తండాకు చెందిన ధరావత్ సైదమ్మ(55). ఉదయం రోడ్డు దాటుతుండగా నూతనకల్ నుండి సూర్యాపేటకు వెళ్లే ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి సైదమ్మను ఢీ కొట్టింది. దీంతో సైదమ్మ కింద పడిపోయి తీవ్ర గాయాలు అయ్యాయి. అయినప్పటికీ ద్విచక్ర వాహనదారుడు ఆగకుండా 200 మీటర్లు సైదమ్మను అలాగే ముందుకు ఈడ్చుకెళ్లాడు. ఇంతలో స్థానికులు వచ్చి అతని అడ్డుకున్నారు. సైదమ్మను హుటాహుటిన సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి కుమారుడు ధరావత్ మెగ్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ డానియల్ తెలిపారు.



## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మార్కెట్ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్, అక్టోబర్ 13(మనం న్యూస్) : ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యవసాయ మార్కెట్ వైస్‌ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని 8వ వార్డులో చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి చెత్త బుట్టలు, మొక్కలను పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తడిచెత్త, పొడిచెత్త వేర-వేరుగా చేసి చెత్త బండిలో వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. స్వచ్ఛ లక్కారం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బద్రి గాలయ్య, నాయకులు కానుగు బాలరాజు, నందగిరి భీమయ్య, మున్సిపల్ అధికారులు రేణుకుమార్, హనుమంతు ప్రసాద్, రవి, కానుగు పాండు, మహిళా సంఘం నాయకురాళ్లు, మహిళలు పాల్గొన్నారు.



## చెరువుపల్లిలో స్మార్ట్ కార్డుల పంపిణీ

### లబ్ధిదారులకు కార్డులు అందజేసిన సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి

మాడుగులపల్లి అక్టోబర్ 13 (మనం న్యూస్) : నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామంలో మంగళవారం స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మానుపాటి వినోద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి, జీపీఏ ప్రశాంత్, వార్డు సభ్యులు ఇటికాల నాగిరెడ్డి, ఉప్పు నాగరాజు, రెముడాల సైదులు, మానుపాటి నీలమ్మ, రేషన్ డీలర్లు వేణు, భవానితో పాటు పలువురు లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 13, మనం న్యూస్: మెదక్ పట్టణంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సూర్యాపేట జిల్లా రజక సంఘం అధ్యక్షులు అక్కెనపల్లి జానయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలోని వెల్కమ్ బోర్డు సమీపంలో నాలుగు సంవత్సరాల క్రితం వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించిన విగ్రహం ఉండటాన్ని కొందరు సహించలేక సోమవారం ధ్వంసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహంపై దాడి చేయడం అంటే రజక సమాజం ఆత్మగౌరవంపై దాడి చేసినట్లేనని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కుమ్మరికుంట్ల లింగయ్య, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, ఖమ్మంపాటి మధు, అక్కెనపల్లి సైదులు, రావుల రమేష్, నాంపల్లి మురళి, నాంపల్లి రవి, రాచకొండ నరేష్, చెరుకు ప్రసాద్, చింతల నాగరాజు, చెరుకు మణి, పగిళ్ల రాహుల్, రెడ్డపల్లి శివ, కుమ్మరికుంట్ల నరేందర్, చెరుకు శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు



చౌటుప్పల్, అక్టోబర్ 13(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారిగడ్డలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలోని వార్డులను రంగురంగుల పూలతో అలంకరించారు. ఆయుధ పూజ చేశారు. తెలుపు రంగు దుస్తులు ధరించి, రోగులకు వైద్యసేవలు అందించారు. పలు రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడిచేశారు. ఆసుపత్రి ఎదుట ఉన్న దేవతలకు పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేష్‌గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ సూర్యశ్రీరావు, ఆర్ఎం చంద్రశేఖర్, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ వరలక్ష్మీప్రియ, డాక్టర్ కావేరి, డాక్టర్ నజీమా, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ అవినాష్, సీనియర్ అసిస్టెంట్లు జయమ్మ, కవిత, నర్సింగ్ సూపరింటెండెంట్లు భాగ్యమ్మ, రజనీ, లక్ష్మీ, హెడ్ నర్సులు అనంత, వీరమ్మ పాల్గొన్నారు.

## పట్టభద్రులారా.. మీ ఓటు హక్కును నమోదు చేసుకోండి!

### చదువుకున్న ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలి

**అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలి: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య**



మాడుగులపల్లి అక్టోబర్ 13 (మనం న్యూస్) : అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య పిలుపునిచ్చారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని, అర్హత ఉన్నవారు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాలుట్ల బాబయ్య మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యం కల్పించిన విలువైన హక్కు అని, దానిని వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన పట్టభద్రులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకుగా భాగస్వాములు కావాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం అవసరమైన వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటు నమోదు చేసుకోవడం ద్వారా తమ హక్కును కాపాడుకోవడంతో పాటు ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## నూతన పింఛన్ దరఖాస్తుల పరిశీలన

### అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు

### డిఆర్డిఓ పిడి సన్యాసయ్య

**గ్రామాల్లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిఆర్డిఓ**

పెన్ పహాడ్ అక్టోబర్ 13 (మనం న్యూస్):మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులైన ఒంటరి మహిళ,గీత కార్మికులు పెన్షన్ దరఖాస్తులను సూర్యాపేట జిల్లా డిఆర్డిఓ పిడి సన్యాసయ్య క్షేత్రస్థాయిలో మంగళవారం మండల అధికారితో కలిసి ముమ్మరంగ పరిశీలించారు మండల పరిధిలోని మాచారం,దూపహాడ్ పొట్లపహాడ్,అనంతారం, అన్నారం,నాగులపహాడ్ దోసపహాడ్, గ్రామాలలో చేయూత నూతన పింఛన్ దరఖాస్తుల పరిశీలన కొనసాగింది ఈ సందర్భంగా అధికారులు గ్రామాలలోని లబ్ధిదారుల వద్దకు నేరుగా



వెళ్లి, అర్హులైన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు డి ఆర్ డి ఓ పి డి మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు అవుతుందని తెలిపారు పరిశీలన ప్రక్రియ సక్రమంగా జరిగేలా సిబ్బందికి తగిన సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, ఎంపీఓ బిన్ రాజేశ్వర్, సర్పంచ్ ఇటికాల శ్రీను, ఏపీఓ రవి, ఏపీఎం అంజయ్య, జిల్లా పింఛన్ ఏపీఎం వెంకన్న, మార్కెటింగ్ ఏపీఎం వెంకన్నలతో పాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు నాగరాజు, వెంకటలక్ష్మి, స్వప్న, నాగేశ్వరరావు, సోమయ్య,నరేష్,శ్రవణ్ కుమార్,జానయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు

**అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్**



నల్లగొండ-అక్టోబర్ 13 (మనం ప్రతినిధి) : ఇకపై గ్రీవెన్స్ దరఖాస్తులు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని ప్రతిరోజు అధికారులు సాయంత్రం తమ తమ ఆఫీసుల్లో పనులు చేసుకుని ఐదు గంటలకు గ్రీవెన్స్ పిటిషన్ల పరిష్కారాలను చూపే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రీవెన్స్ పిటిషన్లపై తగు చర్యలు తీసుకొని పని అయ్యేవిధంగా ఉంటే వెంటనే చేయాలని లేనిచో కానీచో సరియైన పత్రాలు లేనిచో వారికి నోటీసు ద్వారా తెలియజేసి ఈ పని కాదు అని పిటిషన్ దారుకు తెలియజేయాలని మళ్ళీ మళ్ళీ పిటిషనర్లు వచ్చే విధంగా ప్రయత్నిస్తే ఏ అధికారైనా ఎంతటి వారైనా వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ జె శ్రీనివాస్ సార్ తెలిపారు. రెవెన్యూ సమస్యలపై కూడా రైతులకు వెంటనే భూ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఒక పిటిషనర్ ఒకసారి వస్తే దానికి అవును కాదు అని సాక్షాదానాలతో సమాధానాలు దరఖాస్తుదారులకు రాతపూర్వకంగా సమాధానం చెప్పే విధంగా మండల తాసిల్దార్లు రెవెన్యూ డివిజనల్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# చండూర్‌లో భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రులు

**మూడవ రోజు అన్నపూర్ణాదేవిగా అమ్మవారు**



చండూర్, అక్టోబర్ 13 (మనం న్యూస్) : చండూర్ పట్టణంలోని పలు దేవాలయాలు, మండపాలు దేవీ శరన్నవరాత్రుల వేడుకలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని మూడవ రోజైన సోమవారం అమ్మవారు జగన్మాత రాజరాజేశ్వరి దేవి విశిష్టమైన 'అన్నపూర్ణాదేవి' అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. (మార్కండేశ్వర స్వామి ఆలయంలో విశేష వేడుకలు) స్థానిక శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో శరన్నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం అంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ఉదయం నుంచి ఆలయానికి విచ్చేసిన భక్తులు, ముఖ్యంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. అన్నపూర్ణాదేవి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయని పండితులు తెలిపారు. "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అనే తత్వానికి ప్రతీకగా నిలిచే అన్నపూర్ణాదేవి అమ్మవారిని దర్శించుకోవడం భక్తులకు విశేష పుణ్యఫలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ ఆటలతో జనరంజకంగా శోభాయమానం మార్కండేశ్వర స్వామి దేవాలయ మండపంలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ మహిళలు భక్తిశ్రద్ధలతో పాటు సాంస్కృతిక శోభ ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ లయబద్ధంగా చప్పట్లతో గొంతెత్తి ఆలపించారు. అలాగే కోలాట ఆటలతో ప్రాంగణమంతా కోలాహలంగా మారింది మహిళల నృత్యాలు, భజన కీర్తనలతో భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ వేడుకల ద్వారా చండూరు పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణం మరింతగా ఇనుమడించింది. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీగ ప్రసాద వినియోగాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# తల్లి, తొమ్మిదేళ్ల కుమారుడు అదృశ్యం

**ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలి**

**సీఐ సూర్య నాయక్**



బీబీనగర్: అక్టోబర్13, (మనం న్యూస్) : తల్లి తన తొమ్మిదేళ్ల కుమారుడితో కలిసి అదృశ్యమైన ఘటన బీబీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వారి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పామాపురం గ్రామానికి చెందిన ఇరుగదినిల్లా రాములమ్మ (25), భర్త ఈశ్వర్రెడ్డి. పని నిమిత్తం కొండమడుగు బ్రిడ్జి సమీపంలో నివాసం ఉంటూ, తన తొమ్మిదేళ్ల కుమారుడు నానితో కలిసి కొండమడుగు గ్రామంలో ఉంటున్నారు. ఈ క్రమంలో ఈ నెల 6వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో కుమారుడు నానిని వెంట తీసుకొని కూరగాయలు కొనుగోలు చేసేందుకు బయటకు వెళ్లిన రాములమ్మ తిరిగి ఇంటికి రాలేదు. అప్పటి నుంచి తల్లీకుమారుల ఆచూకీ తెలియకపోవడంతో రాములమ్మ సోదరుడు రాజు బీబీనగర్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీబీనగర్ సీఐ సూర్య నాయక్ తెలిపారు. కుటుంబ కలహాల నేపథ్యంలో రాములమ్మ తన భర్తకు దూరంగా ఉంటూ కుమారుడితో కలిసి నివసిస్తున్నట్లు సమాచారం. తల్లీకుమారుల ఆచూకీ తెలిసినవారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సీఐ సూర్య నాయక్ కోరారు.



# ఘనంగా నానబియ్యం బతుకమ్మ

**నాలుగవ రోజు బతుకమ్మ ఆట పాట పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్**

కోదాడ, అక్టోబర్ 13(మనం న్యూస్): కోదాడ పట్టణంలోని బాలుర హైస్కూల్లో మున్సిపల్ శాఖ వారు ఏర్పాటు చేసిన బతుకమ్మ గ్రౌండ్ లో నాన బియ్యం బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపల్ ఛైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు బతుకమ్మ ఆటపాటలను ప్రారంభించారు. మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని పండుగ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యసంపద, కుటుంబ సౌభాగ్యం, సమృద్ధి కోసం గౌరమ్మను కొలుస్తారు, నైవేద్యంగా నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లం వాడతారని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు నిదర్శనమన్నారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో బతుకమ్మను పూజించడం మన సంస్కృతిలో ప్రత్యేకతను చాటుతుందన్నారు. ఆశ్వయుజ మాసంలో బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకుంటారని, ఈ రోజున అమ్మవారికి నాన బియ్యం, బెల్లం తదితర నైవేద్యాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని వివరించారు. సంప్రదాయాలను భావితరాలకు అందించడంతోపాటు మహిళలంతా కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అనంతరం మహిళలు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ కోలాటాలు, ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ వేడుకలతో పట్టణంలో పండుగ శోభ నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తోట జ్యోతి శ్రీనివాస్, నూనె సులోచన, ఎర్నేని నిర్మల, నెమ్మది దేవమని, మాతంగి శైలజ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటయ్యకు న్యాయం చేయాలి

**విధుల్లోకి తీసుకోవాలని గ్రామస్తుల ఏకగ్రీవ విజ్ఞప్తి**

**ఉన్నతాధికారుల విచారణ మేరకు చర్యలు తీసుకుంటాం: ఎంపీఓ**

మాదుగులపల్లి, అక్టోబర్ 13 (మనం న్యూస్) : నల్లగొండ జిల్లా మాదుగులపల్లి మండలం గజలాపురం గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కుక్కముడి వెంకటయ్యకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. 2019 నుంచి గ్రామానికి సేవలందిస్తున్న వెంకటయ్యను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. మంగళవారం గజలాపురం గ్రామానికి విచారణ నిమిత్తం వచ్చిన ఎంపీఓను గ్రామస్తులు కలిసి వెంకటయ్యకు మద్దతు తెలిపారు. ఆయనకు తిరిగి విధులు కల్పించి, కుటుంబానికి జీవనాధారమైన ఉపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నిబంధనల ప్రకారం న్యాయం చేయాలని కోరారు.

ఈ విషయంపై ఎంపీఓ వివరణ కోరగా.. గజలాపురం గ్రామానికి విచారణ నిమిత్తం వెళ్లినట్లు తెలిపారు. విచారణ సందర్భంగా కొంతమంది గ్రామస్తులు వెంకటయ్యకు మద్దతు తెలిపారని చెప్పారు. ఈ వ్యవహారంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఉన్నతాధికారుల విచారణ మేరకు తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యల్లబోయిన శేఖర్, జక్క నాగరాజు, పోలగాని కృష్ణయ్య, మద్దిరాల లక్ష్మారెడ్డి, కుమ్మరి జానయ్య, పోలగాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రూ-అప్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి: సీపీఎం**



బీబీనగర్: అక్టోబర్13, (మనం న్యూస్) : ట్రూ-అప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ విద్యుత్ ఏఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఏఈ మనోహర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ డిస్కంల నష్టాలను పూడ్చుకునేందుకు ట్రూ-అప్ చార్జీల పేరుతో యూనిట్‌కు అదనంగా 30 పైసలు, డిసెంబర్ బిల్లు నుంచి 50 పైసలు వసూలు చేయాలనే ప్రతిపాదన సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారంగా మారుతుందని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం సరికాదని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో బావులు, బోర్ల కింద సాగు చేస్తున్న రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ అందించి పంటలను కాపాడాలని అన్నారు. విద్యుత్ కోతలతో నీరందక వరి పొలాలు ఎండిపోతున్నాయని, రైతులు రాత్రింబవళ్లు పొలాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎండిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేపట్టాలని కోరారు. ఎండిపోయిన ప్రతి ఎకరా పంటకు రూ.30 వేలు, ఇతర పంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, కరువు ప్రభావిత గ్రామాలను గుర్తించి తాగునీరు, పశువులకు నీరు, పశుగ్రాసం వంటి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్, పట్టణ కార్యదర్శి బండారు శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, పొట్ట యాదమ్మ, మేకల బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మంద కిరణ్, పంజాల జంగయ్య, ఆకునూరి రాజమౌళి, గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జన్మదినం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అలుగుబెల్లి

నల్లగొండ -అక్టోబర్ 13 (మనం న్యూస్) : తన జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఢిల్లీలో కలిసి రేవంత్ రెడ్డి గారు రవీందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సుఖ సంతోషాలతో విద జిల్లాలని సీఎం రేవంత్ రెడ్డి గారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి . రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి జిల్లా అధ్యక్షులు పూర్ణ కైలాస నేత రవీందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# అన్న వితరణ మహా పుణ్య కార్యం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి**

**నవరాత్రుల్లో ఏర్పాటు చేసిన అన్న వితరణను ప్రారంభించిన వేనారెడ్డి**



పెన్ పహాడ్ అక్టోబర్ 13 (మనం న్యూస్): మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద గ్రామానికి చెందిన భవాని మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ప్రారంభించి మాట్లాడారు భక్తులకు అన్న వితరణ నిర్వహించడం మహాపుణ్యకార్యమని అన్నారు అన్న ఇతరులను అందించిన భవాని మాత పౌండేషన్ ఆయన అభినందించారు అనంతరం ఆయనను సన్మానించారు అదేవిధంగా గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు గాయం సురేందర్ రెడ్డి తులసి దంపతులను అన్న వితరణ దాత, విగ్రహ దాత ఉయ్యాల శ్రవణ్ విజితలను కూడా సన్మానించారు అనంతరం దాత నెమ్మాది సంజీవ భువనేశ్వరి దంపతులు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగలు దివ్య లింగస్వామి, ఉప సర్పంచ్ నెమ్మాది హుస్సేన్ ఫౌండేషన్ సభ్యులు తాడూరు లింగయ్య చౌగాని సతీష్, అంజయ్య, శ్రీను, ఆకుల రాజు, నవీన్, కరుణాకర్, గణేష్, పరుశురాములు, గణేష్,రాజు, విగ్నేష్, మహిళలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతుల సేవాభావం..

**బీబీనగర్ లో దుర్గామాత వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ..**

**తల్లి ఆశీస్సులు మండల ప్రజలందరిపై ఉండాలి.. ప్రణీత పింగల్ రెడ్డి..**

బీబీనగర్: అక్టోబర్13, (మనం న్యూస్) : దైవభక్తితో పాటు సేవాభావాన్ని చాటుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి పింగల్ రెడ్డి మాట్లాడుతూ.. దుర్గామాత కృపాకటాక్షాలు బీబీనగర్ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాల వేళ భక్తులకు అన్నదానం చేయడం ద్వారా దంపతులు తమ సేవా నిరతిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ టంటం రాఘవేందర్, ఉపాధ్యక్షుడు పెరబోయిన బస్వరాజ్, పంజాల వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయుల నిరసన సరి కాదు

**ఉపాధ్యాయులపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**డీఈవోకు బీజేపీ నేతల వినతి**



వనపర్తి అక్టోబర్ 14 (మనం ప్రతినిధి) : రాజ్యాంగబద్ధ సంస్థ అయిన కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా శనివారం వనపర్తి రాజీవ్ చౌరస్తాలో నిరసనకు దిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని మధుసూదన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, నేతలు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసులుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు రాజ్యాంగ విలువలు బోధించాల్సిన ఉపాధ్యాయులే రాజ్యాంగ సంస్థకు వ్యతిరేకంగా రోడ్డెక్కడం సరికాదన్నారు. సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించిన ఉపాధ్యాయులను విచారించి సస్పెండ్ చేయాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, అధికార ప్రతినిధి నక్క మహేష్, వాణిజ్య సెల్ కన్వీనర్ కొండోజు గోపీనాథ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అరవింద్ పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్

**నెమరుగుములలో భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు..**

బీబీనగర్: అక్టోబర్13, (మనం న్యూస్) : నెమరుగుముల గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, బంగారు మైసమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న సుధాకర్ గౌడ్ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిభావంతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కుక్కడంలో లైట్ వెయిట్ ఇటుకల కంపెనీ దుమ్ము దుమారం!

**దుమ్ము కాలుష్యంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు?**

**ఓవర్‌లోడ్ వాహనాలతో ప్రమాద భయం..**
**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

మాడుగులపల్లి, అక్టోబర్ 13 (మనం న్యూస్) : పరిశ్రమల అభివృద్ధి అవసరమే.. కానీ ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు ముప్పు కలిగితే ఎలా? నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని ఓ ప్రైవేటు లైట్ వెయిట్ ఇటుకల కంపెనీ కార్యకలాపాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ పరిసరాల్లో దుమ్ము ధూళి వ్యాపిస్తోందని, భారీ వాహనాల రాకపోకలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. రాత్రివేళ శబ్దాలు, ప్రకంపనలపైనా కొందరు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కంపెనీ అనుమతులు, కాలుష్య నియంత్రణ చర్యలు, వాహనాల రాకపోకలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### దుమ్ముతో ఊపిరి తీసుకోవడమే కష్టమా?

లైట్ వెయిట్ ఇటుకల కంపెనీ పరిసరాల్లో దుమ్ము అధికంగా వ్యాపిస్తోందన్న ఆరోపణలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గాలిలో కలిసే సూక్ష్మ ధూళి కణాలను ఎక్కువకాలం పీల్చడం వల్ల శ్వాసకోశ సమస్యలు, ఊపిరితిత్తులపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కంపెనీ పరిసరాల్లో దుమ్ము నియంత్రణకు నీటిని చల్లడం, ముడిసరుకును కప్పి ఉంచడం, కాలుష్యం వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకోవడం వంటి ఏర్పాట్లు ఉన్నాయా? కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా? అన్న అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఓవర్‌లోడ్ వాహనాలతో ప్రమాద ఘంటికలు!

కంపెనీకి వచ్చే భారీ వాహనాల రాకపోకల విషయంలోనూ భద్రతాపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వాహనాల్లో నిర్ణీత పరిమితికి మించి సరుకు తరలిస్తున్నారా? వాహనాల బరువును అధికారులు తనిఖీ చేస్తున్నారా? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. వాహన సామర్థ్యానికి మించి బరువు మోపితే టైర్లు వేడెక్కడం, పగిలిపోవడం, బ్రేకింగ్ సామర్థ్యం తగ్గడం వంటి ప్రమాదాలు తలెత్తవచ్చు. టైరు అకస్మాత్తుగా పేలితే వాహనం అదుపుతప్పి ఇతర వాహనాలను ఢీకొట్టడం, రహదారిపై వెళ్లేవారికి ప్రమాదం కలిగించడం వంటి ఘటనలు జరిగే అవకాశం ఉంది. ఇలాంటి ప్రమాదాల్లో ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

రవాణా శాఖ అధికారులు వాహనాల బరువు, ఫిట్‌నెస్, అనుమతులను తనిఖీ చేసి, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### రహదారులపై దుమ్ము.. ప్రమాదాలకు దారితీస్తుందా?

భారీ వాహనాల రాకపోకలతో రహదారులపై దుమ్ము పేరుకుపోతే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధిక బరువుతో వాహనాలు నిరంతరం తిరగడం వల్ల రహదారులు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది. ఈ నేపథ్యంలో కంపెనీకి వచ్చే వాహనాల రాకపోకలు, వాటి బరువు, వేగం, రహదారుల పరిస్థితిపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.




### అనుమతులు ఉన్నాయా? భూముల వినియోగం సక్రమమేనా?

కంపెనీ నిర్వహణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా? కంపెనీ పరిధిలోని భూముల వినియోగం చట్టబద్ధంగా జరుగుతోందా? అన్న అంశాలపై స్థానికంగా స్పష్టత అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు భూముల రికార్డులను పరిశీలించాలని, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కంపెనీ కార్యకలాపాలను తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రివేళ శబ్దాలు, ప్రకంపనలపై ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులు వాటిని కూడా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి.

### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

కుక్కడం గ్రామంలోని లైట్ వెయిట్ ఇటుకల కంపెనీపై స్థానికులు వ్యక్తం చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ, రవాణా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల అమలును నిర్ధారించాలని ప్రజలు కోరుతున్నారు. పరిశ్రమల వల్ల ఉపాధి అవకాశాలు పెరగడం అభివృద్ధికి మంచిదే. అయితే ప్రజల ఆరోగ్యం, రహదారి భద్రతకు విఘాతం కలగకుండా చూడటం కూడా అంతే ముఖ్యం. కుక్కడం గ్రామంలో లైట్ వెయిట్ ఇటుకల కంపెనీ వల్ల ఎదురవుతున్నాయని చెబుతున్న సమస్యలపై అధికారులు స్పందించి, వాస్తవాలను వెలుగులోకి తెచ్చి తగిన చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న కుంభం కీర్తి రెడ్డి

**బీబీనగర్‌లో భక్తిశ్రద్ధలతో దుర్గానవరాత్రి ఉత్సవాలు**

బీబీనగర్, అక్టోబర్ 13,(మనం న్యూస్): మండల కేంద్రంలోని శ్రీ తుల్జా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపంలో దుర్గానవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి దుర్గామాత ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిపూర్వక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## భక్తిశ్రద్ధలతో అన్నదానం.. సేవాభావాన్ని చాటిన శ్రీనివాస్

**శ్రీ సాయి తేజ సిమెంట్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**



బీబీనగర్, అక్టోబర్ 13 (మనం న్యూస్): మండల కేంద్రంలోని హారిక హైస్కూల్ వద్ద దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గానవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ పదో వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సాయి తేజ సిమెంట్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ పలుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాదం అందించాలనే సంకల్పంతో పలుగుల శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానం ద్వారా భక్తిసేవలో భాగస్వామ్యం కావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు కొలువుదీరగా, అన్నప్రసాద వితరణతో ఉత్సవ ప్రాంగణం భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాసుల ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

